క్లుప్తంగా

జగన్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ యువ నాయకులు


వైఎస్ జగన్‌ను కలిసిన నిరంజన్ రెడ్డి తదితరులు

కురబలకోట : వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్. జగన్‌ను కురబలకోట మండల యువ నాయకులు, ఐటీ వింగ్ నాయకులు ఎస్. నిరంజన్ రెడ్డి విజయవాడ పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. భారతి సమేత వైఎస్ జగన్ చిత్ర పటాన్ని ఈ సందర్భంగా అందజేశారు. డిజిటల్ యుగంలో పార్టీ అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఐటీ వింగ్ కీలకమైనదని జగన్ తెల్పినట్లు నిరంజన్ రెడ్డి బుధవారం తెలిపారు. పార్టీలో యువత పాత్రను మరింత పటిష్టం చేసేందుకు డిజిటల్ ప్లాట్ ఫాంను వినియోగించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన

నిమ్మనపల్లె : చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ సిరాజుద్దీన్ సూచించారు. బుధవారం మండలంలోని వెంగం వారి పల్లె పంచాయతీ దేవీ రెడ్డి పల్లె హరిజనవాడలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని, సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఆపద సమ యంలో ఉన్నవారు 100, 112కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసుల సహాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు రెడ్డి నారాయణ, రాజన్న, ఎంఈఓ నారాయణ, ఏపీఎం మురళి పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

నిమ్మనపల్లె : మండలంలోని కేజీబీవీ విద్యాలయంలోని ఖాళీలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారి మునివెంకటమ్మ తెలిపారు. ఆరో తరగతిలో ఒకటి, ఎనిమిదో తరగతిలో 2, ఇంటర్ మొదటి సంవత్సరంలో 2 సీట్లు ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, పేరెంట్స్ ఆధార్‌కార్డులు, టీసీ తీసుకుని నేరుగా పాఠశాలకు వచ్చి సంప్రదించాలన్నారు.

మానవ అక్రమరవాణా అరికట్టాలి

మదనపల్లె రూరల్ : మానవ అక్రమరవాణాను అరికట్టేందుకు కఠినమైన చట్టాలను అమలు చేసి, ఇంటలిజెన్స్ ఆధారిత విచారణలు జరిపి నిందితులను పట్టుకోవడం ఎంతో అవసరమని తాలూకా సీఐ కళావెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్‌లో మానవ అక్రమరవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ చాప్టర్ హెల్ప్, జనచేతన సంస్థలు సంయుక్తంగా రూపొందించిన పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. జనచేతన సంస్థ ప్రెసిడెంట్ కే.దేవదానం తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కలికిరి(వాల్మీకిపురం): మండలంలోని గండబోయనపల్లి గ్రామం కోత్తవాండ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పిరెడ్డిగారి రెడ్డెప్ప రెడ్డి సంవత్సరీకం కార్యక్రమానికి హాజరైన పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని విచారణ వ్యక్తం చేశారు.

ఎస్‌జీబీ వినియోగదారుల సేవా కేంద్రం

వాల్మీకిపురం పట్టణ పరిధిలోని కొత్తపేట వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వినియోగదారుల సేవా కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి బుధవారం ప్రారంభించారు.

ఇద్దరే ఇద్దరు

బి.కొత్తకోట: అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలో భాగంగా బుధవారం తహసీల్దార్ ఎ.బావా జాన్ మండలంలోని సూరపువారిపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఏడుగురు చిన్నారులు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే హాజరుకావడం గుర్తించారు.

ఇంటింటికెళ్లి బాబు మోసాలు ఎండగట్టాలి

- పిచ్చలవాండ్లపల్లె, ముదివేడు, దాదంవారిపల్లెల్లో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత


కురబలకోట: ముదివేడులో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న నాయకులు

కురబలకోట : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని చంద్రబాబు మోసాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని జెడ్పీటీసీ బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి, ఎంజీ.భూదేవి, డీఆర్. ఉమాపతిరెడ్డి, ఎం. ఫిరోజ్‌ఖాన్, ఎం. అంజాద్ ఖాన్, గోపాలకృష్ణారెడ్డి, కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, డి. రెడ్డికుమారి, పద్మజారెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం మండలంలోని పిచ్చలవాండ్లపల్లె, ముదివేడు, దాదంవారిపల్లెలోని పరదేశిపల్లె గ్రామాల్లో బుధవారం ఇంటింటా పెద్ద ఎత్తున నిర్వహించారు. మోసాల బాబు గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. వారు మాట్లాడుతూ జగన్ పాలనలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో పిచ్చలవాండ్లపల్లె చిన్న గ్రామమే అయినప్పటికీ మూడు నియోజక వర్గాలకు వరప్రసాదిని అయిన ముదివేడు రిజర్వాయర్‌ను రూ.759 కోట్లతో ఇక్కడ మంజూరు చేయడం జరిగిందన్నారు. సచివాలయం, లక్కసముద్రంపై తారు రోడ్లు, కన్నెమడుగు వరకు మరో తారు రోడ్డు, సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా ముదివేడులో రూ. 75 లక్షలతో సచివాలయ భవన సముదాయం, రూ. 30 లక్షలతోరోడ్లు, మరో రూ.30 లక్షలతో కాలువలు, దాదంవారిపల్లెలో రూ. 75 లక్షలతో సచివాలయ భవన సముదాయాలు, సీసీ రోడ్లు, కొత్త బోర్లు, కరెంటు సౌకర్యం, మారుమూల గ్రామాలకు కూడా రోడ్లు కల్పించడం జరిగిందన్నారు. ఫించన్లు, జగనన్న కాలనీ ఇండ్లు అర్హులకు మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఊరికి రోడ్లు వేయించారన్నారు. నమ్మించి నిండా ముంచిన చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నాయకులు ఎం. ప్రభాకర్ రెడ్డి, నౌషాద్, కరీముల్లా, ప్రకాష్‌రెడ్డి, తిమ్మారెడ్డి, ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, సోమిరెడ్డి, సుధీర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, షేక్ షంషీర్, రామచంద్రారెడ్డి, లోకేష్, చక్రపాణి, మోహన్, శంకర, నాయుడు, మునాఫ్, అనీప్, షమీర్, సమీవుల్లా, శంషాద్, హనీఫ్‌తో పాటు యువనాయకులు శెట్టి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు ఎప్పడిస్తారు?


ప్రజల అభిప్రాయం తెలుసుకుంటున్న నాయకులు

తంబళ్లపల్లె : కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా కొత్త ఫింఛన్లపై ఊసె ఎత్తకపోవడం బాధకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జంజురుపెంట, ఆర్‌ఎస్ తాండా, కొటాల, గొపిదిన్నె పంచాయతీల్లో పలు పల్లెల్లో ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం గురించి వివరించారు. అమ్మా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు అయ్యాయా ? మీ ఖాతాలు డబ్బు చేరిందా? సూపర్ సిక్స్ పథకాలు మీ ఇంటికి వచ్చాయా? మీకు పెన్షన్ వచ్చిందా? అంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజలను అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు 50 ఏళ్లకే బీసీలకు పెన్షన్ ఇస్తానని హామీ నీటి మీద రాతగా అయిందన్నారు ఆశపడి ఓట్లు వేస్తే బీసీలను నిలువునా ముంచారనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సర్పంచి చెన్నకేశవరెడ్డి, నాయకులు చెంద్రాయుడు,కోటిరెడ్డి, కెఆర్ మల్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, కిషోర్‌రెడ్డి ,నారాయణరెడ్డి, పద్మనాభరెడ్డి, కిషోర్‌రెడ్డి, మల్లికార్జున, తాళ్ల చంద్రశేఖర్, కరీమ్, చంద్రశేఖర్‌రెడ్డి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి నిలువునా ముంచారు


బాబు హామీల పోస్టర్లను ప్రదర్శిస్తున్న నాయకులు

పెద్దతిప్పసముద్రం : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు గుప్పించి వాటిని ఆచరించక రాష్ట్ర ప్రజలను నమ్మించి నిలువునా ముంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని ప్రజలు ఆరోపించారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటి కార్యక్రమాన్ని మండలంలోని కందుకూరు, పట్టెంవాండ్లపల్లి, కమ్మచెరువు గ్రామాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఈ మూడు గ్రామాల్లో రూ.కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు క్షుణంగా వివరించారు. జగనన్న అందజేసే సంక్షేమ పథకాలు కూటమి పాలనలో అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మహమూద్, మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున, జెడ్పీటీసీ ఉంగరాల శివన్న, వైస్ ఎంపీపీ పట్టెరిక శోభా శంకర్, సర్పంచ్ రహ్మతుల్లా, ఎంపీటీసీ కేశవ్, ఉప సర్పంచ్ శంకర్, నాయకులు సుబ్బరాం, భాస్కర్‌నాయుడు, శ్రీనివాసులురెడ్డి, నారాయణస్వామి, మొహిద్దీన్, నాగరాజు, సంజీవ్, వెంకట్రామయ్య, వెంకటప్ప, శ్రీనివాసులు, ఖామూషావలి పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేశారు


మొటుకులో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రచారం

బి.కొత్తకోట : ఎన్నెన్నో హామీలిచ్చి అధికారంలోకి వస్తానే పథకాలిస్తాడని ఆశలు పెట్టుకుంటే చంద్రబాబు మోసం చేశారయ్యా అంటూ గ్రామస్తులు వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, శ్రేణులతో చెప్పుకున్నారు. బుధవారం బి.కొత్తకోట మండలంలోని మొటుకుపల్లె, నాయనబావి, గట్టు గ్రామ పంచాయతీల్లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో హామీలిచ్చిన చంద్రబాబు చేసిన పథకాల మోసంపై ప్రజల్లో ఏస్థాయిలో వ్యతిరేకత ఉందో ఈ కార్యక్రమం ద్వారా స్పష్టం అవుతోంది. ఆర్థిక ప్రయోజనం, భరోసా కల్పిస్తామంటూ చంద్రబాబు ప్రకటించిన పథకాలన్ని బూటకమని అంటున్నారు. దీనికి వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతిఒక్కరితో ఇదే విషయమై మాట్లాడుతూ ఒక్కో పథకం కింద ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయింది వివరించారు. ప్రజలు క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు సరస్వతమ్మ, ఉమామహేశ్వరీ, జయరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో ఈ మూడు పంచాయతీల అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి చేసిన కృషి ఏ ఎమ్మెల్యే చేయలేదన్నారు. అటవీప్రాంతంలోని మొటుకుపల్లెల ప్రజల జీవన స్థితిగతులను మార్చేసేలా అభివృద్ధి చేశారన్నారు. నాయనబావి, గట్టు పంచాయతీల్లో పథకాల ద్వారా ప్రజలకు రూ.35 కోట్లు, రహదారులు, తాగునీటి సరఫరా, సిమెంటురోడ్లు, మౌలిక వసతుల కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇప్పటికి పల్లెల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు, సర్పంచు సాంబశివ, జెడ్పీటీసీ రామచంద్ర, వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, ఎంపీటీసీలు ఏ.గౌతమి, రామసుబ్బారెడ్డి, రెడ్డిహరి, వేణుగోపాల్‌రెడ్డి, మియాసాబ్, మల్లికార్జునరెడ్డి, హరినాథరెడ్డి, వెంకటరమణస్వామిరెడ్డి, వై.తిమ్మిరెడ్డి, సయ్యద్ మహబూబ్‌బాషా, నాగరాజు, పి.మురళి, రామాంజనేయులు, ప్రకాష్, ఉమాశంకర్ రెడ్డి, జి.వెంకటరమణారెడ్డి, లోకనాధరెడ్డి, బయ్యారెడ్డి, దాదం బయ్యారెడ్డి, మంజునాధరెడ్డి, విశ్వనాధరెడ్డి పాల్గొన్నారు.

మోసం చంద్రబాబు నైజం


కూటమి ప్రభుత్వ మోసాలపై ప్రచారం

ములకలచెరువు : మోసమనే పదం చంద్రబాబుతోనే పుట్టిందని మండల ప్రజలు అన్నారు. బుధవారం కాలువపల్లె పంచాయతీలో బాబు షూరిటీ – మోసం గ్యారింటీ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు నిర్వహించారు. చంద్రబాబు సర్కార్ ప్రజలకు చేసిన మోసంపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి క్యూఆర్ కోడ్‌లను ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలకు నమ్మబలికి అధికారంలోకి వచ్చాక పథకాలపై ఊసే లేదని పలువురు మహిళలు చెప్పకొచ్చారు. రైతులకు ఖాతాల్లో రూ. 20 వేలు నగదు జమ చేస్తానని మాట తప్పారన్నారు. ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తానని చెప్పి ఇంతవరకు దానిపై చర్చించలేదని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు, కరెంట్ చార్జీలు పెంచడంపై ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం ఇంటి వద్దకే వచ్చేవని, ఇప్పుడు రేషన్ షాపుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో ఒక్క పథకం మాకు అందలేదని వాపోయారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, సర్పంచు మహబూబ్‌బాషా, రాంబాబు నాయుడు, ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు చంద్రారెడ్డి, నన్నేసాబ్, ఉపేంద్రా, రవీంద్రారెడ్డి, మౌలాలి, యాసీన్, ఎస్. మౌలాలి, మహబూబ్‌బాషా, ఉమామహేశ్వర్, డాక్టర్ విశ్వనాథ్, రెడ్డెం క్రిష్టారెడ్డి, అన్సర్‌బాషా, ఈశ్వర తదితరులు ఉన్నారు.

టమాటా రైతులను ఆదుకునే దిశగా చర్యలు

సబ్ కలెక్టర్ మేఘస్వరూప్


అధికారులతో సమీక్షిస్తున్న సబ్ కలెక్టర్

మదనపల్లె రూరల్ : టమాటా రైతులకు సరైన గిట్టుబాటు ధర వచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలు, వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులతో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమావేశమైన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ ఈ ఏడాది జూన్‌లో మదనపల్లె పర్యటనలో భాగంగా టమాటా మార్కెట్‌ను పరిశీలించి వెళ్లారన్నారు. టమాటా తక్కువ ధర పలికినప్పుడు రైతులకు గిట్టుబాటు ధరలు అందించేందుకు అవసరమైన నివేదికలు రూపొందించాల్సిందిగా సూచించి వెళ్లారన్నారు. అందులో భాగంగా టమాటా రైతులను ఆదుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు తెలపాలని సబ్ కలెక్టర్ కోరారు. చిత్తూరుజిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీలపై ఆరా తీశారు. ధర తగ్గినప్పుడు పరిశ్రమలకు ఎగుమతి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమల యజమానులతో చర్చించాలని అధికారులకు సూచించారు. మహిళాసంఘాల ఆధ్వర్యంలో టమాటా ఆధారిత సూక్ష్మపరిశ్రమలు ఏర్పాటుచేయడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. సమగ్ర నివేదిక తయారుచేసి, ఆగస్టు 11లోపు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పరిశ్రమలశాఖ డీఎం కిషోర్, డీహెచ్ఓ సుభాషిణి, మార్కెట్‌యార్డు కార్యదర్శి జగదీష్, హార్టికల్చర్ ఈశ్వర్‌ప్రసాద్, ఏఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబంపై కుట్రతోనే మిథున్‌రెడ్డి అరెస్టు

పరదేశిపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు


పరదేశిపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు

కురబలకోట : రాష్ట్రంలో ప్రజాదరణ కలిగిన పెద్దిరెడ్డి కుటుంబంపై కుట్రతోనే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేశారని స్థానిక జెడ్పీటీసీ బైసాని జ్యోతి, డీఆర్. ఉమాపతిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రెడ్డికుమారి, అంజాద్‌ఖాన్, గోపాలకృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, ఎం. ప్రభాకర్‌రెడ్డి, లోకేష్, విమర్శించారు. బుధవారం వారు పరదేశిపల్లెలో మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకున్నా మిథున్‌రెడ్డిపై మద్యం కేసు విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్దిరెడ్డి కుటుంబాన్ని టార్గెట్ చేసిందన్నారు. చంద్రబాబు చేస్తున్న అక్రమాలు, అన్యాయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ పాలనలో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం షాపులు కొనసాగాయన్నారు. ప్రభుత్వానికి ఆదాయం చేకూరితే అది లిక్కర్ స్కాం అంటూ ఆరోపించడం చంద్రబాబు కుటిల రాజకీయానికి నిదర్శనమన్నారు. ప్రజాదరణ కలిగిన వారిని జైలు గోడలు ఆపలేవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

విలేజ్ క్లినిక్‌కు కుర్చీల వితరణ

పీలేరు రూరల్ : మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీ పెద్దిరెడ్డిగారిపల్లెలోని విలేజ్ క్లినిక్‌కు గ్రామానికి చెందిన దాత పీలేరు ఏఎంసీ డైరెక్టర్ జి. కిషోర్‌కుమార్ నాయుడు 20 కుర్చీలు వితరణ చేశారు. బుధవారం ఆరోగ్య సిబ్బందికి కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్లినిక్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. రోగుల సౌకర్యార్థం తనవంతు సాయంగా కుర్చీలు వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నారే సతీష్‌కుమార్ రెడ్డి, రెడ్డెప్ప, నాగరాజ, సునీల్, వేణుగోపాల్, రమేష్, సురేష్, వైద్య సిబ్బంది అమ్మాజీ, రమాదేవి పాల్గొన్నారు.

పరిశ్రమలకు శాశ్వత గుర్తింపు రిజిస్ట్రేషన్

పీలేరు : సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు శాశ్వత గుర్తింపు ఉద్యమ రిజిస్ట్రేషన్ అని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణకిషోర్ అన్నారు. బుధవారం స్థానిక సీఎల్‌ఆర్‌సీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు నిర్వహించే వారి తమ ఆధార్ నెంబర్‌తో శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. తమ సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా క్రెడిట్ గ్యారంటీ స్కీం, పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ పాలసీ, ప్రభుత్వ టెండర్లలో అదనపు సౌలభ్యం, ఆలస్యపు చెల్లింపుల నుంచి రక్షణ వంటి పలురకాల ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వ శాఖ పథకాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.బ్యాంకుల నుంచి ప్రాధాన్యత విభాగపు రుణాలు పొందడానికి అర్హత పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, ఐపీవో నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

భువనలో స్కౌట్స్ అండ్ గైడ్ యూనిట్ ప్రారంభం

పీలేరు : స్థానిక భువన విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్ యూనిట్ ప్రారంభించినట్లు కడప, అన్నమయ్య జిల్లాల స్కౌట్స్ అండ్ గైడ్ అధికారి లక్ష్మీకర్ తెలిపారు. బుధవారం ఆయన భువన విద్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ ఉమారమాదేవి, ప్రిన్సిపాల్ గుణలక్ష్మీలు అందజేసిన వినతులను పరిశీలించి జిల్లా విద్యాశాఖ అనుమతులతో స్కౌట్స్ అండ్ గైడ్ యూనిట్‌కు అనుమతించినట్లు తెలిపారు. విద్యార్థులు సేవాభావన, సామూహిక చింతన, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలన్నారు.

డంపింగ్ యార్డులు వినియోగించాలి

తంబళ్లపల్లె : గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డులు (చెత్తతో సంపద తయారీ కేంద్రాలు) సక్రమంగా వినియోగించాలని పల్లెల్లో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ ఆదేశించారు. బుధవారం రేణుమాకులపల్లెలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణపై మహిళలను ఆరా తీశారు. కొన్ని పల్లె దూరంలో ఉండటంతో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయాలన్నారు.

దళితవాడల అభివృద్ధికి కృషి

పీలేరు రూరల్ : మండలంలోని దళితవాడల అభివృద్ధికి కృషి చేస్తామని తహసీల్దార్ ఎం. శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బోడుమల్లువారిపల్లె పంచాయతీ హరిజనవాడలో పౌరహక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో మురుగునీటి కాలువలు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు మార్చాలన్నారు. అలాగే గ్రామం చుట్టూ ప్రభుత్వ స్థలాల్లో మట్టిని తరలిస్తున్నారని అరికట్టాలని కోరారు. సర్పంచ్‌లు బి.సి. జయలక్ష్మీదేవి, ఏవో రమాదేవి, ఎంఈవో పద్మావతి, ఏపీవో అశోక్‌రెడ్డి, వీఆర్వో సిద్ధయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలి

మదనపల్లె సిటీ: ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని ఆర్టీసీ–1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణరెడ్డి అన్నారు. బుధవార ం డిపో గ్యారేజీలో సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆగస్టు 15 నుంచి ఉచిత మహిళా ప్రయాణం గురించి వివరించారు. రవాణా మంత్రి, ఈడీ సందేశాన్ని తెలియజేశారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న ఫోర్డు డైరెక్టర్ లలితమ్మ

మదనపల్లె సిటీ : బాలికలు అపరిచత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫోర్డు సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ సూచించారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు యుక్త వయస్సులో ఎంతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలని సూచించడంతో పాటు దాని వలన ఏ విధంగా మోసపోతారు అనే విషయంపై అవగాహన కల్పించారు.విద్యార్థినులు చదువుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే తల్లి దండ్రులకు గానీ,అధ్యాపకులకు సమాచారంవ అందించాలని సూచించారు.కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి, ఎఎస్‌ఐ రమణ, న్యాయవాది రమాదేవి, అధ్యాపకులు జ్యోతి,మోహన్‌వల్లి, వనజ.శ్రీనివాసులు, ఖాజావల్లి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మానవ అక్రమ రవాణాపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినలకు బహుమతులు అందజేశారు.

వాల్మీకి కుటుంబాలను దత్తత తీసుకోవాలని వినతి

మదనపల్లె రూరల్ : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ–4 బంగారు కుటుంబాల ఎంపికలో వాల్మీకి కుటుంబాలను దత్తత తీసుకోవాలని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్(రావదాస్) జనరల్ సెక్రటరీ పూల కుంట్ల హరిబాబు కోరారు. బుధవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ నిర్మలా దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేదలైన వాల్మీకుల స్థితిగతులను మార్చేందుకు పీ–4 కార్యక్రమం ఉపయోగపడుతుందని తాము భావిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వాల్మీకి కుటుంబాలను పీ–4 కింద ఎంపిక చేస్తే వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎం .గురుమూర్తి, జి.చంద్రమోహన్, వి.శ్రీనివాసులు, డి.వెంకటరమణ, శేఖర్, మునిరాజు తదితరులు పాల్గొన్నారు.